క్లుప్తంగా

శాంతియుత సమాజ స్థాపనకు కృషి


నివాళులర్పిస్తున్న జడ్జి సూరిరెడ్డి

మణుగూరురూరల్: భారతదేశానికి జాతిపిత మహాత్మాగాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమైనవని, ఆయన చూపిన మార్గంలో నడిచి శాంతియుత సమాజ స్థాపనకు కృషి చేయాలని మణుగూరు ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ కోర్టు మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి తెలిపారు. మండలంలోని మణుగూరు కోర్టు ఆవరణలో గురువారం గాంధీజీ వర్ధంతి నిర్వహించారు. మెజిస్ట్రేట్ సూరిరెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు దాసరి కవిత, కుర్మ విజయరావు, కందిమల్ల నర్సింహారావు, సావిత్రి, పోశం భాస్కర్, రుద్ర వెంకట్, నాగార్జున్‌రెడ్డి, సరస్వతి, సునీత, కోర్ట్ సిబ్బంది సిద్దార్థ శంకర్, నాగేంద్ర, శ్రీకర్, రేఖ, ప్రసన్న, రవళి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

భద్రాచలంఅర్బన్: ఆర్టీసీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడంతో పాటు వారి సలహాలను స్వీకరించేందుకు శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని ప్రజలు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 99592 25960 నంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

ఉత్తమ అధికారికి సన్మానం

మణుగూరురూరల్: గణతంత్ర దినోత్సవం-2025 వేడుకల్లో భాగంగా కొత్తగూడెంలో సింగరేణి సీఎండీ బలరాం చేతుల మీదుగా ఏరియా ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం అందుకున్న ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్.రమేశ్‌ను గురువారం ఏరియా సింగరేణి వైఫ్స్ అసోసియేషన్ (సేవా) సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో షాకీరా రవూఫ్, సింగు శ్రీనివాస్, నాసర్‌పాషా, సంధ్య, మాధవి, శోభ, కతార్, రమా, రేణుక, ఎం.సత్య, హేమ, బి.సత్య, కనకలక్ష్మి, మాధవి, రాయుడు, సత్యవతి పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

పినపాక: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, మధ్యాహ్న భోజన విషయంలో మెనూ పాటించాలని ఎంఈఓ కొమరం నాగయ్య సూచించారు. గురువారం మండలంలోని కొత్తూరు, అడవిరామవరం, రెడ్డిగూడెం, దుగినేపల్లి ప్రాథమిక పాఠశాలలను, భీమవరం, చెగర్శల, ముకుందాపురం, భూపతిరావుపేట ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, దుబ్బ ముఖేశ్, కొమరం పాపారావు పాల్గొన్నారు.

పీఆర్‌సీ ప్రకటించాలి



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, రవి

చంద్రుగొండ: పీఆర్‌సీ ప్రకటించాలని టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములునాయక్ డిమాండ్ చేశారు. మండలంలోని గానుగపాడు గ్రామంలో గురువారం మండలశాఖ సమావేశం నిర్వహించగా ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఉపాధ్యాయుల తల్లిదండ్రులకు పింఛన్ సదుపాయం కల్పించాలని కోరారు. అనంతరం సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాంకుడోత్ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా భూక్య రవి, కోశాధికారిగా బానోత్ భద్రు, గౌరవ అధ్యక్షుడిగా లకావత్ సూర్యం, మహిళా అధ్యక్ష, కార్యదర్శులుగా ధరావత్ భారతి, బానోత్ సునీతను ఎన్నుకున్నారు. భూక్య మోహన్‌నాయక్, బానోత్ రాములునాయక్, బాలకృష్ణనాయక్ పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి

అశ్వాపురం: అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లోజు అయోధ్య అన్నారు. మండలంలోని మొండికుంట గ్రామంలో గురువారం దివంగత సీపీఐ జిల్లా నాయకుడు కొల్లు శ్రీనివాసరెడ్డి వర్ధంతి నిర్వహించారు. వేల్పుల మల్లికార్జున్, కమటం సురేశ్, కందాల వెంకటరెడ్డి, కమటం నరేశ్, కొల్లు మల్లారెడ్డి, జాలె రామకృష్ణారెడ్డి, కమటం ఎల్లయ్య, మున్నా లక్ష్మికుమారి పాల్గొన్నారు.

విచిత్ర వాతావరణం

- మధ్యాహ్నం ఎండ.. రాత్రి చలి
- వాతావరణంలో మార్పులతో ప్రజల ఇక్కట్లు
- జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న పలువురు


భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో ఓపీ వార్డు వద్ద వేచి ఉన్న జనం

భద్రాచలంఅర్బన్: వాతావరణంలో మార్పులతో చీకటి పడగానే విపరీతమైన చలితో జనాలు వణుకుతున్నారు. బయట తిరగలేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు జలుబుతో బాధపడే వారు మరింత అస్వస్థతకు గురవుతున్నారు. ఆ తర్వాత దగ్గు.. అనంతరం జ్వరం బారిన పడుతున్నారు. చలి తీవ్రత కారణంగా ఆస్పత్రులకు వస్తున్న వారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. వారం రోజులుగా జిల్లాలో సాయంత్రం 5 గంటలు కాగానే చలి ప్రభావం చూపుతోంది. ఉదయం 9 గంటల వరకూ ఎండ కానరావట్లేదు. పొగమంచులో ప్రయాణాలు చేసిన వారు ఒక్కరోజులోనే జ్వరం బారిన పడుతున్నారు. ఇక మధ్యాహ్నం మాత్రం వేసవి మాదిరి ఎండ ఉంటోంది. ప్రస్తుతం వాతావరణ మార్పులతో వచ్చే జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

పెరుగుతున్న బాధితులు

చలి తీవ్రత కారణంగా జలుబు సోకితే చాలు వెనువెంటనే దగ్గు, జ్వరం వస్తున్నాయి. ఒక్కసారి జలుబు పడితే కనీస వారం పది రోజులైనా వదలదన్నట్లు రోగులు చెబుతున్నారు. అంతేకాక ఇంట్లో మిగిలిన వారికీ వ్యాధులు సోకుతున్నాయి. ఎన్ని మందులు వాడినా.. రోజూ ఆస్పత్రుల చుట్టూ తిరిగినా రోగాలు మాత్రం తగ్గడం లేదు. వారం పాటు ఆస్పత్రుల చుట్టూ తిరగడమే కాకుండా నానా రకాల మందులు, మాత్రలు మింగలేక ఇబ్బంది పడుతున్నారు.

ప్రైవేట్‌లో బాదుడు..

వ్యాధుల తీవ్రతను అదునుగా తీసుకున్న ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు పలు రకాల వైద్య పరీక్షల పేరుతో డబ్బు దండుకుంటున్నారు. ఓసారి ప్రైవేట్ ఆస్పత్రికెళ్తే కనీసం రూ.2 వేలు ఖర్చవుతోందని పలువురు వాపోతున్నారు. బెడ్లు ఖాళీగా ఉంటే అవసరం ఉన్నా, లేకున్నా సీరియస్ అంటూ అడ్మిట్ చేసుకొని రోజుకు సగటున రూ.3 వేలకు పైగా వసూలు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చిన్న పిల్లలు జాగ్రత్త

చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి, జబ్బులకు గురయ్యే అవకాశం పిల్లల్లో అధికంగా ఉంటుంది. శిశువులకు తల్లిపాలు శ్రేష్ఠమైనవి. వేడి చేసి చల్లార్చిన నీటినే తాగించాలి. అలాగే ఉదయం, సాయంత్రం మంచు ఉన్నప్పుడు తల, శరీరానికి ఉన్ని దుస్తులు ధరించడం మంచిదని వైద్యులు అంటున్నారు. వాటితో పాటు పౌష్టికాహారం అందించడం పిల్లలు అనారోగ్యంతో ఉన్నప్పుడు సొంత వైద్యం మానుకుని వైద్యులను సంప్రదించి చికిత్స అందించడం మంచిదని సూచిస్తున్నారు.

ఆస్తమా బాధితులు అప్రమత్తంగా ఉండాలి..

పోషకాహార లోపంతో పిల్లలు, పెద్దల్లో ఆస్తమా వ్యాధి వృద్ధి చెందుతోంది. ఈ వ్యాధిగ్రస్తులు ముఖ్యంగా జలుబు, దగ్గు సమస్యలతో బాధపడుతుంటారు. జ్వరం 102 డిగ్రీల వరకు చేరడం, కోరింతదగ్గు, ముక్కు నుంచి నీరు కారడం వ్యాధి లక్షణాలుగా ఉంటాయి. 40 ఏళ్ల వయస్సు పైబడిన వారిలో ఈ లక్షణాలు అధికంగా కనబడతాయి. ఈ సీజన్లో వీరు అప్రమత్తంగా ఉండాలి. దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఉండటం మంచిది. అత్యవసర పరిస్థితిలో వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్య సమస్యలు వచ్చిన వెంటనే దగ్గర్లోని ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యం పొందాలి.

జాగ్రత్తలతోనే వ్యాధుల నివారణ



ప్రతి సీజన్‌లో వాతావరణ మార్పులతో జబ్బులు వస్తుంటాయి. వైరల్ జ్వరాలతోపాటు మరికొన్ని ముందు నుంచి ఉన్న జబ్బులు (పాత జబ్బులు) సైతం సీజనల్‌గా ఇబ్బందులు పెట్టే అవకాశం ఉంది. అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల సీజనల్ వ్యాధులను నివారించుకోవచ్చు. ఇప్పటివరకు భద్రాచలం పరిసర ప్రాంతాల్లో నమోదవుతున్న సీజనల్ జ్వరాల్లో ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు లేవు.

–డాక్టర్ చైతన్య,
డిప్యూటీ డీఎంహెచ్ఓ, భద్రాచలం

పిల్లలు, వృద్ధులు జాగ్రత్త



పిల్లలకు చలి కాలంలో వెచ్చని దుస్తులు తొడగడంతో పాటు, వేడి చేసి చల్లార్చిన నీటిని తాగించాలి. అదేవిధంగా వీలైనంతవరకు చల్లని ఆహార పదార్థాలు, పానీయాలకు దూరంగా ఉంచాలి. అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో వృద్ధులు బయటకు రాకుండా ఉండటం మంచిది. ఆస్తమా, అలర్జీ ఉన్నవారు మందులను క్రమం తప్పకుండా వాడాలి. చలికాలంలో పిల్లలు, వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

–డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి,
చిన్న పిల్లల వైద్యులు, భద్రాచలం

మొక్కలు నాటిన విద్యుత్ అధికారులు


మొక్క నాటుతున్న సిబ్బంది

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని గాంధీపార్క్ సుందరీకరణలో భాగంగా గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఈ జీవన్‌కుమార్ మాట్లాడుతూ.. పార్కు అభివృద్ధి కోసం తమవంతుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని, భవిష్యత్‌లోనూ సహకారం అందిస్తామని వివరించారు. ఈ సందర్భంగా వారు 50 మొక్కలు నాటారు. కార్యక్రమంలో భద్రాచలం ఏఈ రాజారావు, స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నేచర్ క్యాంప్

దుమ్ముగూడెం: నేటి విద్యార్థులు రేపటి భవిష్యత్ తరాలకు ఆదర్శవంతంగా నిలవాలని జిల్లా సైన్స్ అధికారి ఎస్.చలపతిరాజు కోరారు. గురువారం దుమ్ముగూడెం గ్రామంలో మూడు రోజులుగా నిర్వహించిన నేచర్ క్యాంప్ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మూడు రోజులుగా దుమ్ముగూడెం పరిసర ప్రాంతాల్లో ఉన్న అడవులు, హైడల్ ప్రాజెక్ట్, గోదావరి పరీవాహక ప్రాంతం, గోదావరి జలాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రకృతిని పరిశీలించడం ద్వారా అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయని సూచించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో


విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇస్తున్న అధికారులు

ఎన్జీసీ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఎం.రాజశేఖర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శోభారాణి, గైడ్ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడు, బాలుడికి ఆర్థిక సాయం

చర్ల: మండలంలోని దానవాయిపేటకు చెందిన వృద్ధుడు పూజారి సాంబయ్య అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండటంతో 'మేమున్నాం' సహాయక కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సాయం అందించారు. కమిటీ చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ నేతృత్వంలో దాతల నుంచి సేకరించిన రూ.10 వేలను సాంబయ్య భార్య పూజారి సత్యావతికి అందజేశారు. కార్యక్రమంలో గూడూరు కృష్ణమూర్తి, సుంకరి భగవాన్, కవ్వాల రాము, శిరిపురపు శివ, పాశిగంటి సంతోష్, బుహ్యావరపు ప్రతాప్, ఎంఎల్ఎన్ రెడ్డి, కనితి భానుప్రకాశ్, దొడ్డి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ముసలమడుగులో..

బూర్గంపాడు: ముసలమడుగు గ్రామానికి చెందిన బాలుడు పిల్లి సాయికృష్ణ గుండె జబ్బుతో అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరాడు. వైద్యానికి తల్లిదండ్రులు నాగరాజు, నాగశ్రీ సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు చేశారు. విషయం తెలిసిన


చర్ల: ఆర్థిక సాయం అందిస్తున్న కమిటీ సభ్యులు

మోరంపల్లిబంజర చేయూత ట్రస్ట్ ప్రతినిధులు గురువారం రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, కొండ్రు వెంకటేశ్వర్లు, జక్కిరెడ్డి మల్లారెడ్డి, పుట్టి రాజేశ్, గాదె నర్సిరెడ్డి, కామిరెడ్డి వెంకటరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, బిజ్జం వెంకట్రామిరెడ్డి, కామిరెడ్డి వెంకటనాగిరెడ్డి, కైపు చిన్ననాగిరెడ్డి, సెనగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు జీపీ వర్కర్ల వినతి

ములకలపల్లి: ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికలో గ్రామ పంచాయతీ వర్కర్లకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ జీపీ వర్కర్స్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీఓ జి.రేవతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు గంటా శ్రీను, చిక్కుల శ్రీనివాసరావు మాట్లాడారు. జీపీ వర్కర్లకు ప్రాధాన్యత ఇస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల అసెంబ్లీలో ప్రకటించారని, ఈ మేరకు అధికారులు దృష్టి సారించాలని వినతిపత్రంలో అభ్యర్థించారు. వర్కా రుక్మాంగధరావు, కారంపూడి సాయిరత్న, చిటికె రామకృష్ణ, మేకల రమేశ్, గడ్డం రాజు ఉన్నారు.

వేతనాలు అందటం లేదని..

పినపాక: గ్రామస్థాయిలో ఉపాధి హామీ సిబ్బంది పనులు చేస్తున్నప్పటికీ మూడు నెలలుగా జీతాలు అందడం లేదని గురువారం ఎంపీడీఓ రామకృష్ణకు వినతిపత్రం అందించారు. రెండు, మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతో అప్పులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న జీతాలతోపాటు ఇకపై ప్రతి నెల సమయానికి జీతాలు అందజేయాలని కోరారు.

మున్సిపల్ కమిషనర్ బదిలీ

మణుగూరుటౌన్: ఇటీవల ఇల్లెందు నుంచి మణుగూరు మున్సిపాలిటీకి బదిలీపై వచ్చిన యాదగిరి తిరమలగిరికి బదిలీ అయ్యారు. గురువారం సీడీఎంఏ నుంచి ఉత్తర్వులు విడుదల కాగా, ఆయన స్థానంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా మరో జిల్లాలో పనిచేసిన ప్రసాద్ పదోన్నతిపై మణుగూరుకు రానున్నట్లు తెలిసింది.

అశ్వాపురంలో ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు పర్యటన

అశ్వాపురం: మండలంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం పర్యటించారు. మల్లెలమడుగు గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు ఆవుల రవి కుమార్తె సోనిప్రియ నిశ్చితార్థం కార్యక్రమానికి హాజరయ్యారు. మొండికుంటలో సీపీఐ సీనియర్ నాయకురాలు గణేశుల అమ్మాజిని పరామర్శించారు. చవిటిగూడెం గ్రామంలో తిరుమలశెట్టి ప్రసాద్ దశదినకర్మకు హాజరయ్యారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఓరుగంటి భిక్షమయ్య, తుక్కాని మధుసూదన్‌రెడ్డి, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేశ్, కమటం నరేశ్ పాల్గొన్నారు.

దమ్మపేట మండలంలో జారె..

దమ్మపేట: మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం సుడిగాలి పర్యటన చేశారు. గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఎమ్మెల్యేను కలిసి సమస్యలను విన్నవించారు. దమ్మపేటలో కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించారు. చిన్నగొల్లగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన చిన్ని వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలి

మణుగూరుటౌన్: మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం.రాజేందర్, రాష్ట్ర నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీల్లో సుమారు 60 వేల మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ పనిచేస్తున్నారని, పట్టణాలను శుభ్రంగా ఉంచి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నర్సింహారావు, నాగేశ్వరరావు, నరేందర్, లక్ష్మీనారాయణ, రాజు, గురవయ్య, సతీశ్, సరస్వతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ సేవలు మరువలేనివి..

మణుగూరురూరల్/చర్ల/దుమ్ముగూడెం/కరకగూడెం/మణుగూరుటౌన్/ గుండాల/ భద్రాచలం టౌన్/ అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ): స్వాతంత్య్ర సమరయోధుడు, జాతిపిత మహాత్మాగాంధీ సేవలు మరువలేనివని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, బొలిశెట్టి నవీన్, నూకారపు రమేశ్, వట్టం రాంబాబు, మేకల రవి, ముద్దంగుల కృష్ణ, జావిద్ పాషా, తాతా రమణ, సురేశ్, కూనవరం ఎంపీపీఎస్‌లో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం షేక్ మీరాహుస్సేన్, కె.సారయ్య, రుక్మిణి, సరిత, రఘు, మోహనరావు, రేగా జయలక్ష్మీ పాల్గొన్నారు. అలాగే చర్ల, దుమ్ముగూడెం, కరకగూడెం, మణుగూరు, గుండాల, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, భద్రాచలం మండలాల్లో జరిగిన కార్యక్రమాల్లో టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాదరావు, మండల అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్‌రెడ్డి, నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, ఇర్పా శ్రీను, తాండ్ర రాయుడు, కోడిరెక్కల వెంకట్, రుం.ఆ రాజా, పటేల్ వెంకటేశ్వారావు, బీఆర్ఎస్ మండల కన్వీనర్, కోకన్వీనర్ దొడ్డి తాతారావు, ఐనవోల్ పవన్‌కుమార్, ఎస్‌డీ అజీజ్, తడికల బుల్లెబ్బాయి, హెచ్‌జీవీ గిరిప్రసాద్, వర్మరాజు, కొండల్‌రావు, పిలక వెంకటరమణారెడ్డి, లంక శ్రీనివాసరావు, కుంజ శ్రీను, మట్టా శివాజీ, కెల్లా శేఖర్, జీరి సత్యనారాయణ, చారి, కోడి చంటి, కుప్పిలి చిట్టిబాబు,


మణుగూరుటౌన్: వాసవీక్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మోహన్, బాలాజీ, నాగ బండి వెంకటేశ్వర్లు, సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్, దోసపాటి వెంకటేశ్వరరావు, బొమ్మరాత ఎల్లయ్య, మిట్టపల్లి శ్యామ్, బండారు నర్సింహారావు, కడవెండి విశ్వనాథగుప్తా, చిట్టూరి శేషుబాబు, కంకటాల సాయి, చిత్తలూరి ఉమ, కత్తిరాము, రమేశ్‌బాబు, మణి, కేస రాజేంద్రప్రసాద్, వందనపు వాసు, వడియాల ప్రభాకర్‌రావు, రంగాశ్రీను, బొగ్గవరపు మురహరి, మానాల నారాయణమూర్తి, మానాల వెంకటేశ్వర్లు, మానాల ప్రభాకర్, మానాల వీరన్న, మానాల శ్రావణ్, గౌరిశెట్టి సత్యనారాయణ, గౌరిశెట్టి ప్రభాకర్, గౌరిశెట్టి శరత్, మానాల ఉపేందర్, తవిడిశెట్టి నాగరాజు, తవిడిశెట్టి రాంబాబు, తవిడిశెట్టి నవీన్, తాటికొండ వీరన్న, పాలడుగు భరత్, అయితా పూజిత్, జోగు రాంబాబు, స్పందన, వనమా గాంధీ, దోసపాటి రాంబాబు, చల్లా పుల్లయ్య, యాదాల వెంకన్న, కటారి రాజాబాబు, దోసపాటి శంకర్‌రావు, వనమా శ్రీను పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం


చంద్రుగొండ: ప్రతిజ్ఞ చేయిస్తున్న వైద్యులు


మణుగూరురూరల్: అవగాహన కల్పిస్తున్న వైద్యులు

మణుగూరురూరల్: గ్రామాల్లో విస్తరిస్తున్న కుష్టు వ్యాధిని నిర్మూలించాలని పీహెచ్‌సీ వైద్యుడు నిశాంత్‌రావు అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధి శివలింగాపురం ప్రభుత్వ పాఠశాలలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. కుష్టు వ్యాధి చర్మానికి, నరాలకు సోకుతుందని, ముదురు రాగి రంగు మచ్చలుండి స్పర్శ లేని వారిని పీహెచ్‌సీకి తరలించాలని సూచించారు. కుష్టు వ్యాధి నిర్మూలనకు స్పర్శ లెప్రసీ సర్వే చేపడుతున్నారని, వచ్చేనెల 13వ తేదీ వరకు సర్వే కొనసాగుతుందని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సునీల్ పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ): కుష్టు వ్యాధిని నిర్మూలిద్దామని డాక్టర్ ప్రియాంక అన్నారు. మండలంలోని ఎర్రగుంట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలతో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.. లక్షణాలు కనిపించగానే ప్రభుత్వ ఆస్పత్రికి రావాలన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, ప్రేమలత, జ్యోతి పాల్గొన్నారు. చంద్రుగొండలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. డాక్టర్లు తనుజా, వెంకట్‌ప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతర వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కరకగూడెం: గిరిజన సంప్రదాయాలతో రెండేళ్లకోసారి జరిగే చిరుమళ్ల జాతర ఐక్యత, సమైక్యతను ప్రతిబింబిస్తుందని జెడ్పీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్యదొర తెలిపారు. మండలంలోని చిరుమళ్ల సమ్మక్క – సారలమ్మ ఆలయ ప్రాంగణంలో జాతర వాల్‌పోస్టర్లను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆయన గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. ఫిబ్రవరి 11 నుంచి 15 వరకు జాతర జరగనుందని తెలిపారు. గిరిజనులు సాంస్కతిక వారసత్వాన్ని కొనసాగించేలా జాతర జరుపుకోవాలని సూచించారు. జాతర ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు చందా భిక్షపతి, గొగ్గిలి


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

సతీశ్, ఆర్కే దొర, కొమరం శ్రీకాంత్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు స్థానికులకే ఇవ్వాలి


మాట్లాడుతున్న బీసీ దొర

గుండాల: మండలంలో ఇటీవల మంజూరు చేసిన సీసీ రోడ్ల పనులు స్థానికులకే ఇవ్వాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బీసీ దొర డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమావేశం మండల అధ్యక్షులు పూనెం రమణబాబు అధ్యక్షతన ధర్నా నిర్వహించగా.. దొర, రాష్ట్ర కార్యదర్శి విష్ణు, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద సీసీ రోడ్లు మంజూరు చేయడం సంతోషకరమని, స్థానిక వ్యక్తులకు కాంట్రాక్టు ఇవ్వాలని కోరారు. సుదర్శన్, సుధాకర్, సందీప్, మహేశ్, వెంకటేశ్, నాగరాజు, వసంత్, వేణు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహాలకు బీఆర్ఎస్ వినతి

మణుగూరురూరల్/పినపాక/చర్ల/దుమ్ముగూడెం/ములకలపల్లి/అశ్వారావుపేట/చంద్రుగొండ/దమ్మపేట/కరకగూడెం: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు గురువారం గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందించారు. ఆయా కార్యక్రమాల్లో కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, బొలిశెట్టి నవీన్, నూకారపు రమేశ్, వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, ఏనిక ప్రసాద్, అక్కి నర్సింహారావు, ప్రభుదాస్, మహిళా నాయకులు మునుకోటి ప్రమీల, కొమరం జంపేశ్వరి, బొగ్గం రజిత, రమ్య, సమ్మక్క, సరిత, రవిశేఖర్‌వర్మ, గుమ్మడి గాంధీ, దొడ్డి తాతారావు, ఐనవోల్ పవన్ కుమార్, ఎస్డీ అజీజ్, పంజా రాజా, గోరంట్ల వెంకటేశ్వరావు, కొంబత్తిని రాము, కారం కన్నారావు, తడికల బుల్లెబ్బాయి, పాగా రాంప్రసాద్, కుప్పాల నిరంజన్, అంబోజి సతీశ్, ప్రేమ్, తడికల చంద్రశేఖర్, మామిడి రాజు, నర్సింహారావు, కణితి రాముడు, జానీపాషా, రేసు లక్ష్మీ, బొల్లి వెంకట్రావు, కాలవ పూర్ణయ్య, తునికి కామేశ్, అపాక వీర్రాజు, కొత్తూరి సీతారామారావు, లంక శివ, సాగి వర్మ, సోడి కొండబాబు, జుంజురి జయసింహ, నోముల రామిరెడ్డి, బుయ్యని వంశీ, పూసం రాజేశ్, చలపతి, గోసంగి కిరణ్, వాగే కృష్ణ, మోనంపూడి అప్పారావు, సున్నం నాగమణి, శనగపాటి సీతారాములు, సున్నం బాబూరావు, కొండ్రు సుందర్‌రావు, వాడే నాగరాజు, బైటి రాజేశ్, గడ్డం భవాని, పుష్పాల సాయి, ఊరబెద్ది వెంకన్న, జల్లిపల్లి శ్రీరామమూర్తి, వగ్గెల పూజ, జుజ్జూరపు శ్రీరామమూర్తి, సోమాని రమేశ్, బుక్కూరి బుచ్చిబాబు, తగరం హరిబాబు, సత్యవరపు సంపూర్ణ, మందపాటి రాజమోహన్‌రెడ్డి, కొడకండ్ల వెంకటరెడ్డి, దార వెంకటేశ్వరరావు, మెడా మోహన్‌రావు, నరుకుళ్ల సత్యనారాయణ, నల్లమోతు వెంకటనారాయణ, ఉన్నం నాగరాజు, సూరా వెంకటేశ్వర్లు, భూపతి రమేశ్, కొదుమూరి జనార్దన్, పాండ్ల అంజన్‌రావు, పూసం వెంకటేశ్వర్లు, చల్లా రాంబాబు, పుల్లారావు, వద్దేపల్లి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, భూక్య రాంబాబు, రాము, మెచ్చా నాగేశ్వరరావు, రావు జోగేశ్వరరావు, దారా యుగంధర్, దొడ్డా రమేశ్, అబ్దుల్ జిన్నా, పాకనాటి శ్రీను, యార్లగడ్డ శ్రీను, బలుసు గోపి తదితరులు పాల్గొన్నారు.


దమ్మపేట: విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 భద్రాచలం ఎన్. లక్ష్మయ్య - 80742 70476
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గారాంప్రసాద్ -9000327175 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

యస్.రవిబాబు - 99516 02914
ఎన్. జయరాజు - 9652868642
కె. మధు - 97059 44416